నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 11 సంచిక: 489 గురువారం, 03 అక్టోబర్, 2024 పేజీలు - 8 వెల : 3/-







# రేవంత్ బిగ్ టాస్క్



- రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పది నెలలు అవుతోంది.
- కానీ.. ఇంతవరకు విస్తరణకు మాత్రం నోచుకోవడం లేదు
- ఆలస్యం అవుతున్న కొద్దీ రోజురోజుకూ ఆశావహుల సంఖ్య పెరుగుతూనే ఉంది.
- ఇక రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు క్లారిటీ వస్తుందని అనుకుంటున్నప్పటికీ ప్రతిసారీ వాయిదా పడుతూనే ఉంది.
- ఆ ఆరుగురి ఎంపిక పెద్ద తలనొప్పిగా మారింది
- ఇప్పుడున్న కేబినెట్‌లోనూ చాలా వరకు నేతలు రేవంత్ కు తోడుగా నిలబడడం లేదనే టాక్ నడుస్తోంది
- దాంతో ఆ ఆరుగురి ఎంపిక ఆయన కనుసన్నల్లోనే జరగాలనే భావనతో రేవంత్

హైదరాబాద్

కేబినెట్ విస్తరణ ఇప్పుడు అప్పుడు అంటూ లీకులు ఇవ్వడమే తప్పితే.. ఇంతవరకు విస్తరించింది అయితే లేదు. అటు పార్లమెంట్ ఎన్నికలు ముగిసి కూడా వంద రోజులు ఎప్పుడో గడిచాయి. ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పది నెలలు అవుతోంది. కానీ.. ఇంతవరకు విస్తరణకు మాత్రం నోచుకోవడం లేదు. ఆలస్యం అవుతున్న కొద్దీ రోజురోజుకూ ఆశావహుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో అధిష్టానానికి పెద్ద టాస్కులా మారింది.కేబినెట్ విస్తరణపై.. ఇటు ముఖ్యమంత్రి, అటు అధిష్టానం మధ్యం సయోధ్య కుదరడం లేదనే ప్రచారం కూడా ఉంది. అటు రేవంత్ రెడ్డి సిఫారసులు చేస్తుండడం.. పలువురు సీనియర్లు కూడా వారికి తోచిన వారి పేర్లు ఇస్తుండడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇక రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు క్లారిటీ వస్తుందని అనుకుంటున్నప్పటికీ ప్రతిసారీ వాయిదా పడుతూనే ఉంది. ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ఢిల్లీకి 23 సార్లు వెళ్లారు. అందులో మెజార్టీ ప్రయాణాలు కేబినెట్ విస్తరణపై చర్చించేందుకు వెళ్లారని ప్రచారం. నిన్న సాయంత్రం కూడా రేవంత్ మరోసారి ఢిల్లీకి వెళ్లారు. దాంతో మరోసారి కేబినెట్ విస్తరణ అంశం మరోసారి తెరమీదకు వచ్చింది.రేవంత్ అధికారం చేపట్టాక 12 మందితో కేబినెట్ కొలువుదీరింది. మరో ఆరుగురికి ఛాన్స్ ఉండడంతో.. ఆ ఆరుగురి ఎంపిక పెద్ద తలనొప్పిగా మారింది. ఇప్పుడున్న కేబినెట్‌లోనూ చాలా వరకు నేతలు -



# ఇకపై ఆర్టీసీలో అన్ని ఎలక్ట్రిక్ వాహనాలే !

- ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటుకు జపాన్ కంపెనీలకు ఆహ్వానం.
- తోషిబా పరిశ్రమ సందర్శన, పెట్టుబడులకు, ఉమ్మడి భాగస్వామ్యానికి ఆహ్వానం
- ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్స్ ప్రపంచానికే ఆదర్శం.
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు
- జపాన్ దేశంలో రెండోరోజు బిజీ బిజీగా గడిపిన భట్టి

హైదరాబాద్

జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు బుధవారం నాడు తోషిబా ప్రధాన కార్యాలయం మరియు పరిశ్రమల సందర్శన, ఫ్యూయల్ సెల్ విభాగాలఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు. ఉదయం 8 గంటలకు ఆయన టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న



## ఢిల్లీలో డ్రగ్స్ కలకలం

- రూ. 2వేలకోట్ల విలువైన కొకైన్ సీజ్
- పక్కా సమాచారం మేరకు స్పెషల్ టీం సౌత్ ఢిల్లీలో దాడులు
- నిందితుల నుంచి 560 కిలోలకుపైగా కొకైన్‌ను స్వాధీనం
- ఇద్దరి నుంచి 400 గ్రాముల హెరాయిన్, 160 గ్రాముల కొకైన్ స్వాధీనం

# బీజేపీ నూతన యాక్షన్ ప్లాన్

- నేటి నుంచే రంగంలోకి..
- బాధితులను ఆదుకునేందుకు నేటి నుంచే తమ పోరాటం ఉంటుంది
- పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది
- ఈసారి మేము ఏదీ చెప్పి చేయం
- హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు
- ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు.
- ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్

హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ రేపు(గురువారం) ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు నేటి నుంచే తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటించారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు



## గిరిజన సమాజం సంక్షేమం, అభ్యున్నతికి కృషి

- 'ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్'ను ప్రారంభించిన ప్రధాని
- సుమారు 63 వేల గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయి
- 5 కోట్లకు పైగామంది లబ్ధి పొందుతారు
- భగవాన్ బిర్సా ముండా పుట్టిన నేల నుంచి ఈ పథకం ప్రారంభం కావడం ఆనందంగా ఉంది
- 40 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభం కానున్నాయి

# ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్

- మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..?
- మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదు
- మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు
- బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు..?
- కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు లాంటిది



హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి చేపట్టింది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణపై డీపీఆర్ కాదు.. ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..? అని కేటీఆర్ నిలదీశారు. మూసీపై రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను అని తెలిపారు. మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదన్నారు. మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు. అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని చెప్పారని



## ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దు..

- భారతీయులకు సూచన
- ఇజ్రాయెల్‌పై ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు
- ఆ దేశంలో ఉన్న భారతీయ పౌరులు అప్రమత్తంగా ఉండాలి
- సహాయ సహకారాల కోసం టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలి
- పరిస్థితులు, భద్రతా పరిస్థితిలో తీవ్రతను భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది

# హైడ్రా వాటినే కూల్చివేస్తోంది

- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని నిర్మాణాలనే కూల్చివేస్తోందని వెల్లడి
- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు 800 చెరువులను కబ్జా చేశారని ఆరోపణ
- రాహుల్ గాంధీకి, హైడ్రాకు సంబంధం లేదన్న పీసీసీ చీఫ్



హైదరాబాద్

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని నిర్మాణాలనే హైడ్రా కూల్చివేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 800 చెరువులను కబ్జా చేశారని ఆరోపించారు. అందుకే వారు హైడ్రా కూల్చివేతలకు భయపడుతున్నారన్నారు. అసలు రాహుల్ గాంధీకి, హైడ్రాకు సంబంధం ఏమిటి? అని నిలదీశారు.

# ఇందిర నగర్ లో ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

కూకట్ పల్లి అక్టోబర్ 02 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి రంజిత్ ) కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని శంషి గూడా ఇందిరా నగర్ కాలనీ లో బుధవారం ఘనంగా ప్రారంభమైన ఎంగ్గిలిపూలో బతుకమ్మ వేడుకలు. తెలంగాణ లో సాంస్కృతి సాంప్రదాయ పత్రిక బతుకమ్మ పండుగ అమావాస్య రోజు అంగరంగ ప్రారంభమై బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజులపాటు తీరు ఒక పూలను ఘనంగా పూజిస్తారు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేస్తూరు తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహిస్తారు. మహిళలు నూతన వస్త్రాలను ధరించి పూలను పూజించి సంతోషంగా జరుపుకున్న పండుగ బతుకమ్మ పండుగ అధిక సంఖ్యలో మహిళలు చిన్నారులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలతో ఆకర్షణగా నిలిచారు.



# భారత మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 121వ, జయంతి వేడుకలు

**- పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన**
**- సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు**

సిద్దిపేట జిల్లా : అక్టోబర్02, (హుస్నాబాద్ భార్గవాపురం నియోజకవర్గం / కోహెడ మండలం,వాస్తవ తెలంగాణ న్యూస్ ) భారత మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 121వ, జయంతి వేడుకలు కోహెడ మండల కేంద్రంలో ప్రముఖ సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా... సీతారామచంద్ర స్వామి వారి దేవాలయు ఆవరణలో ఉన్నా శాస్త్రి విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రవేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణి చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ " జై జవాన్ – జై కిసాన్" నినదానికి ప్రాణం పోసిన ధీరుడు భారతదేశ స్వతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర దారుడు ఇండో – పాకిస్థాన్ యుద్ధ కాలంలో మన దేశాన్ని నడిపించిన రాజానీతజ్ఞుడు మొట్టమొదటి రైల్వే శాఖ మంత్రి గా, హెూమ్ మంత్రి గా సమర్ధ పాలనను అందించిన దేశ్యాదక్షుడు అంతటి రాజనీతి గల భారతదేశ 2వ, ప్రధాని నేడు జయంతి జరుపుకోవడం సంతోషంగా ఉంది. అ మహనీయునీ బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. గత పదిహేను ఏళ్ళు గా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ని తీగలకుంటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పొన్నాల శంకర్, హుస్నాబాద్ నియోజకవర్గం ఎన్. ఎస్. ఐ అధ్యక్షులు సనత్ రెడ్డి లు అభినందించారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు ముంజ సదానందం గౌడ్, పెరియాల సంతోష్ రావు, బాబయ్య, లింగచారి, మహిళా సంఘం నాయకులు మోతే మాధవి తదితరులు పాల్గొన్నారు.




# వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నివాళులు అర్పించిన

**- డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర**
**- పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన**
**- సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు**

సిద్దిపేట జిల్లా : అక్టోబర్02, (హుస్నాబాద్ భార్గవాపురం నియోజకవర్గం / కోహెడ మండలం,వాస్తవ తెలంగాణ న్యూస్ ) వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి గ్రామ పంచాయతీ కార్యదర్శి సదానందం ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామ పంచాయతీ ఆవరణలో గాంధీజీ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ప్రవేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణి చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస మార్గాలే ఆయుధంగా దేశానికి స్వాతంత్రం సాధించిన మహాత్ముడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి జరుపుకోవడం సంతోషంగా ఉంది అ మహాత్ముని బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. గత పదిహేను ఏళ్ళు గా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజుని ప్రత్యేకంగా డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సదానందం, మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు,ఉపాధి క్షేత్ర సిబ్బంది జక్కుల సౌభాగ్య, మహిళా అధ్యక్షులు అట్లా స్వాతి, అంగన్వాడీ టీచర్ బీ జ్యోష్ణ,ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి నిర్మలారెడ్డి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి పట్టణంలో మహాత్మా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని గంజి మైదానంలోని ఆయన విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీమాత్ముడు నడిచిన మార్గంలో మనం నడుచుకోవాలని ఆమె సూచించారు మాత్మ గాంధీ 155 జయంతిని పురస్కరించుకొని గాంధీ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు మహాత్మా గాంధీ ఓ సామాన్య మానవునిగా పుట్టి మాత్మ గాంధీ తెల్లదొరలను శాంతి అహింస అనే ఆయుధంతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారని ఈ సమయంలో యావత్ భారతావని అంతా అతని శాంతియుత పోరాటానికి మద్దతు పలికిందని తెలిపారు. అందుకని మనందరం గాంధీ మార్గంలో నడవాలని ఆమె సూచించారు.



# మహాత్మా గాంధీ 155వ జయంతి కి పలువురి నాయకులా నివాళులు..

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ జాతి పిత మహాత్మా గాంది 155వ జయంతి పురస్కరించుకొని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి పలు కాలని లలో మహాత్మ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని పూల మాల వేసి నివాళులు అర్పించారు.అలాగే నాగారం మున్సిపల్ ఆఫీసు లో మహాత్మ గాంధీ పాఠనికి బిఆర్ఎస్ అద్యక్షులు తేళ్ల శ్రీధర్, ఊపా అద్యక్షులు శ్రీకాంత్ యాదవ్,నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్, మాజీ వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్,విఘ్నేష్, సంపత్ కుమార్ నాయి,పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అలాగే నాగారం మున్సిపాలిటీ 9వ వర్డ్ లో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ కోమీరెల్లి అనిత సుధాకర్ రెడ్డి,కౌన్సిలర్లు బీజ్జా శ్రీను,మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి మరియు పలువురు నాయకులు జాతి పిత మహాత్మా గాంధీ కి పూల మాలలు అర్పించి దేశ స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన సేవలను మననం చేసుకొని అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో బాపూజీ కాలనీ కాలనీ అధ్యక్షులు యాకయ్య,విజయపురి కాలనీ అధ్యక్షులు సత్యంరాజు,నాయకులు అబ్బోజు రాంసుధాకర్,పైళ్ల మల్లారెడ్డి,కొత్త గోపాల్ రెడ్డి,పంజలా నర్సింహా గౌడ్,చెండి శ్రీనివాస్,పంగ చంద్రయ్య,గంటా రమేష్, ప్రభాకర్ రెడ్డి,లక్ష్మణ్,ఉదయ,వివేక్ తదితరులు పాల్గొన్నారు.





# మహాత్మా గాంధీకి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి..

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) బుధవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీ గారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి .మాట్లాడుతూ... గుజరాత్ రాష్ట్రంలో ఓ సామాన్య మానవునిగా పుట్టిన మహాత్మ గాంధీజీ తెల్లదొరలను శాంతి, అహింస అనే ఆయుధాలతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారని ఈ సమయంలో యావత్ భారతావని అంతా అతని శాంతియుత పోరాటానికి మద్దతు పలికిందని కోట్లాది మంది జనాలు ఆయన వెంట నడిచారని ఈ సందర్భంలోనే ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాంటి మహెూన్నత వ్యక్తికి స్వాతంత్ర్యం రాకముందు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి. అయినా వాటన్నింటనీ అధిగమించి మహాత్ముడు ఓ వ్యక్తి నుండి మహాశక్తిలా మారాడు. బ్రిటీష్ వారు మన దేశం నుండి వెళ్లిపోయేందుకు సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, స్వదేశీ వంటి ఉద్యమాలు ఎన్నో చేశారు. భారత దేశం గర్వించదగిన మహనీయులలో మహాత్మా గాంధీ ఒకరు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందిని అన్నారు. మహాత్మాగాంధీ గారికి నివాళులు అర్పించిన వారిలో ఆర్.ఐ శ్రీ.శైలేందర్ ఎఆర్ ఎస్.ఐ మహిపాల్ గారితో పాటు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అమీన్ పూర్ లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

**- గాంధీ విగ్రహానికి పూలమాలలు అర్పించిన బీరంగూడ టెంపుల్ చైర్మన్ సుధాకర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు**

అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అమీన్ పూర్ చౌరస్తాలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి అహింస మార్గాన స్వాతంత్రం అందించి నా మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని వారు అన్నారు. మనమంతా అహింసా మార్గాన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని వారు అన్నారు. గాంధీజీ ఎంచుకున్న శాంతియుత మార్గం ప్రపంచానికి ఆదర్శం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, బీరంగూడ టెంపుల్ చైర్మన్ సుధాకర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# ఆరోగ్యం



## సోంపు -వాము కలిపిన నీటిని తీసుకోవడం వల్ల ఈ సమస్యలకు చెక్

సోంపు, వాము గింజల మిశ్రమాన్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే తాగడం వల్ల బోలెడు లాభాలున్నాయని వివరిస్తున్నారు నిపుణులు. ఈ మూలికా సమ్మేళనాన్ని దినచర్యలో చేర్చుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం, మొత్తం శ్రేయస్సు కోసం అనేక ప్రయోజనాలను అందించవచ్చని చెప్తున్నారు. అయితే దుష్ప్రభావాలు కూడా లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. మెరుగైన జీర్ణక్రియ : సోంపు, వాము నీటిని తాగడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి జీర్ణక్రియపై సానుకూల ప్రభావం. ఫెన్నెన్, క్యారమ్ గింజలు జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరిచే లక్షణాలను కలిగి ఉంటాయి. పోషకాల విచ్ఛిన్నం, శోషణను మెరుగుపరుస్తాయి. ఇది ఉబ్బరం, గ్యాస్ వంటి సాధారణ జీర్ణ సమస్యల నుంచు ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. ఫెన్నెల్ గింజలు వాటి కార్మినేటివ్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. ఇవి జీర్ణవ్యవస్థను ఉపశమనానికి, చిక్కుకున్న గ్యాస్‌ను బయటకు పంపడానికి సహాయపడతాయి. కాగా అజ్వైన్ గింజలు మొత్తం జీర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ మెయింటైన్ : ఈ మిశ్రమం రెగ్యులర్ వినియోగం కొలెస్ట్రాల్ తగ్గించడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడే, జీవక్రియను మెరుగుపరిచే సమ్మేళనాలు దీనికి కారణమని చెప్పవచ్చు. పీరియడ్ పెయిన్ నుంచి ఉపశమనం: రుతు నొప్పితో బాధపడుతున్న మహిళలు ఈ మిశ్రమం నీటితో ఉపశమనం పొందవచ్చు. ఈ గింజలలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, అనాల్జేసిక్ లక్షణాలు రుతుస్రావంతో సంబంధం ఉన్న నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. ఇమ్యూనిటీ-బూస్టింగ్ ఎఫెక్ట్స్ : హెర్బల్ మిశ్రమంలో ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. అదనంగా రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది, అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యానికి మద్దతు : వాము విత్తనాలు సాంప్రదాయకంగా శ్వాసకోశ ఆరోగ్యానికి మద్దతుగా ఉపయోగించబడుతున్నాయి. ఇవి పెక్టరెంట్‌లుగా పనిచేస్తాయి. దగ్గు, జలుబు లక్షణాల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది

## పచ్చి అరటిపండుతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటే..

డెయిలీ డైట్ లో పండ్లను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదంటున్నారు వైద్యనిపుణులు. అందుకే రోజూ పండ్లను తినాలని వైద్యులు సూచిస్తుంటారు. పండ్లలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని బలోపేతం చేసి వ్యాధులతో పోరాడే శక్తిని ఇస్తాయి. యాపిల్, ఆరెంజ్, జామ, దానిమ్మ ఇలా ఎన్నో పండ్లను తినడం ద్వారా శరీరానికి లెక్కలేనన్ని పోషకాలు అందుతాయి. అలాంటిదే మరో పండు ఉంది. దీనిని పచ్చిగా కూడా తినవచ్చు. ఇంతకీ అది ఏంటి అనుకుంటున్నారా అదే పచ్చి అరటి పండ్లు. ఈ పండు ఓ ఆరోగ్య నిధి అని చెబుతుంటారు ఆయుర్వేద వైద్యనిపుణులు. పండిన అరటిపండులో విటమిన్లు, ఐరన్, ప్రొటీన్, మెగ్నీషియం, ఫైబర్, పొటాషియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నప్పటికీ, పచ్చి అరటి పండులో పోషకాల నిల్వలు అనేకం ఉన్నాయి. పచ్చి అరటి అనేక వ్యాధులను నివారిస్తుంది. అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనాన్ని అందించడానికి కూడా పనిచేస్తుంది. పచ్చి అరటిపండు వల్ల కలిగే కొన్ని అద్భుత ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. క్యాన్సర్ నివారణ.. NCBI(ref) ప్రకారం పచ్చి అరటిపండ్లలో ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఆరోగ్యకరమైన కణాలను ఆక్సీకరణ నష్టం నుండి రక్షించడానికి కూడా పని చేస్తాయి. ఆకుపచ్చ అరటిపండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్ వంటి ఇతర ఫైటోన్యూట్రియెంట్‌లతో పాటు విటమిన్ సి కూడా ఉంటుంది. అతిసారం..పచ్చి అరటి పండ్లు తినడం వల్ల అతిసారం నుంచి ఉ



పశమనం కలుగుతుంది. ఇది భారీ మొత్తంలో పోషకాలను కలిగి ఉంటుంది. అందుకే పచ్చి అరటి పండ్లు తినడం వల్ల వాంతులు, వికారం, అలసట మొదలైన సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

రక్తంలో షుగర్..డయాబెటిక్ రోగులు పచ్చి అరటి పండ్లను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు నిపుణులు. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. ఇందులో ఉండే పెక్టిన్, రెసిస్టెంట్ స్టార్చ్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి పని చేస్తుంది. ఊబకాయం.. బరువు తగ్గడానికి, పచ్చి అరటి పండ్లు కూడా తినవచ్చు. ఇందులో పెద్ద మొత్తంలో ఫైబర్ ఉంటుంది. మీరు దీన్ని ఉడికించి తినవచ్చు. దీన్ని తినడం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. అతిగా తినకుండా ఉండొచ్చు. అందుకే పచ్చి అరటిపండుతో చాలా తక్కువ సమయంలో మీ పెరుగుతున్న బరువును నియంత్రించవచ్చు. మరిన్ని ప్రయోజనాలు.. పచ్చి అరటి పండ్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ కూడా బలపడుతుంది. ఇది అనేక పొట్ట సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఉంటే, ఉడకబెట్టిన పచ్చి అరటి పండ్లు తినడం వల్ల ఈ సమస్యలన్నీ పరిష్కరించవచ్చుంటున్నారు. అధిక రక్తపోటు.. పచ్చి అరటిపండులో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతే కాదు ఇందులో మంచి పరిమాణంలో ఒమేగా 3, కొవ్వు ఆమ్లాలు, ఫైబర్ కూడా ఉన్నాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోవడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుందంటున్నారు నిపుణులు.

## ఇలాంటి సమస్య ఉన్నవారు.. ఉపవాసం జోలికి పోకూడదా..?



ఉపవాసం ఒక దివ్య ఔషధం అని చెబుతూ ఉంటారు పెద్దలు. కేవలం పెద్దలు మాత్రమే కాదు డాక్టర్లు కూడా ఇదే సూచిస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. ఉపవాసం ఉండడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అని అంటూ ఉంటారు. ఈ మధ్య కాలం లో ఇలా ఉపవాసం ఉండే వారి సంఖ్య కూడా రోజు రోజుకు పెరిగి పోతుంది అన్న విషయం తెలిసిందే. కొంతమంది దైవభక్తితో ఉపవాస దీక్ష చేపడుతూ ఉంటే.. ఇంకొంతమంది డైటింగ్ పేరుతో ఉపవాసం ఉండడం లాంటివి చేస్తున్నారు. ఇలా డైటింగ్ కారణం గా తక్కువ ఫుడ్ తీసుకుంటూ ఉపవాసం ఉండడం చేస్తున్నారు కొంత మంది. అయితే ఉపవాసాలు చేసి ఏకంగా ఆరోగ్యానికి చేటు చేసుకుంటున్న వారు కూడా ఉన్నారు అని చెప్పాలి. అయితే ఇప్పుడు నిపుణులు చెబుతున్న దాని ప్రకారం.. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉపవాసం చేస్తే చేయడం అస్సలు మంచిది కాదట. కాదు కూడదు అని చేస్తే చివరికి ఎన్నో అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకున్నట్లే అవుతుంది అని హెచ్చరిస్తున్నారు. లంకనం అనేది దివ్య ఔషధం అయినప్పటికీ ఇది అందరికీ వర్తించదు అంటున్నారు వైద్యులు. థైరాయిడ్ సమస్య తో బాధపడుతున్న వారు ఉపవాసానికి దూరం గా ఉండాలని హెచ్చరిస్తున్నారు. అదే సమయంలో నెలసరి సక్రమం గా రాని వారు కూడా ఉపవాసం చేయడం ఏమాత్రం మంచిది కాదట. సంతాన సాఫల్య సమస్యలు ఎదుర్కొంటున్న వారు కూడా ఇలాంటి ఉపవాసాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు నిపుణులు. శారీరకంగా మానసికం గా బలహీనంగా ఉండే వారు. మధుమేహం ఉన్నవారు కూడా ఉపవాసాలకు ఎంత దూరం గా ఉంటే అంత మంచిది అని సూచిస్తున్నారు. ఉన్న సమస్య పరిష్కారం కోసం ఉపవాసం చేస్తే ఇక ఇలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారికి లేని సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

## ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన విషయాలు!


రోజు ప్రారంభం బాగుంటే మన రోజంతా బాగానే సాగుతుందని అంటారు. కానీ నేటి బిజీ లైఫ్‌లో మనం రోజులోని అతి ముఖ్యమైన అల్పాహారం. అయితే చాలా మంది ఉన్నట్టుండి అల్పాహారం మానేస్తారు. ఈ అలవాటు చాలా కాలంగా కొనసాగడం వల్ల శరీరంలో పోషకాల లోపం ఏర్పడుతుంది. క్రమంగా మన శరీరం వ్యాధులకు నిలయంగా మారుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఉదయం అల్పాహారం తీసుకోవడం వల్ల మీ శరీరానికి గ్లూకోజ్ అందుతుంది. ఇది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహిస్తుంది. అదే సమయంలో అల్పాహారం ఎక్కువ రోజులు మానేయడం వల్ల శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. దీని కారణంగా టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఒక నెల పాటు నిరంతరంగా ఉదయం అల్పాహారం తీసుకోకపోవడం వల్ల మన ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం. చిరాకు: నిపుణుల అభిప్రాయం ప్రకారం.. న్యూరోట్రాన్స్మిటర్ సెరోటోనిన్ మన మానసిక స్థితిని చాలా వరకు ప్రభావితం చేస్తుంది. ఇది మన అల్పాహారం ద్వారా ప్రభావితమవుతుంది. మనం ఒక నెలపాటు బ్రేక్‌ఫాస్ట్‌ని నిరంతరం తీసుకోకపోతే, సెరోటోనిన్ స్థాయిలు దెబ్బతింటాయి. దీని కారణంగా చిరాకు, ఆందోళన, నిరాశ లక్షణాలు కూడా పెరుగుతాయి. బరువు పెరుగుట: అల్పాహారం దాటవేయడం వల్ల బరువు తగ్గడం కంటే అనారోగ్యకరమైన బరువు పెరిగే ప్రమాదం ఉంది. అల్పాహారం లేనప్పుడు, తరచుగా మధ్యాహ్న భోజనంలో ఎక్కువగా తింటాము. ఇది బరువు పెరగడానికి కారణం కావచ్చు. మెటబాలిక్ సిండ్రోమ్: అల్పాహారం తీసుకోకపోవడం మెటబాలిక్ సింద్రోమ్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్, టైప్ 2 డయాబెటిస్



ప్రమాదాన్ని పెంచుతుంది. గుండె జబ్బులు వచ్చే ప్రమాదం: అల్పాహారం తీసుకోని వారికి గుండెపోటు, రక్తపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, మీ గుండె ఆరోగ్యంగా ఉండటానికి అల్పాహారం తీసుకోవడం మర్చిపోవద్దు. టైప్ 2 డయాబెటిస్:అల్పాహారం మానేస్తే టైప్ 2 డయాబెటిస్ రిస్క్ పెరుగుతుంది. అల్పాహారం మానేయడం వల్ల శరీరంలో బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉండదు. ఇది డయాబెటిస్ ప్రమాదానికి దారి తీస్తుంది. పోషకాల కొరత: ఉదయం అల్పాహారం శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఉదయం అల్పాహారం తీసుకోకపోతే, మన శరీరంలో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ వంటి అవసరమైన పోషకాలు లోపించవచ్చు. ఇది అనేక వ్యాధులకు కారణం కావచ్చు.

## తరచూ రాత్రిళ్లు విపరీతంగా చెమటపడుతోందా?

రాత్రిపూట ఎక్కువగా చెమటలు పట్టడం లేదా ఆకస్మికంగా బరువు తగ్గడం వంటి సమస్యలు ఎదురైతే జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిజానికి మన శరీరం ఏదైనా వ్యాధిని ముందుగానే పసిగట్టే సామర్థ్యం కలిగి ఉంటుంది. దాని గురించి ముందుగానే కొన్ని హెచ్చరికలు చేయడం ప్రారంభిస్తుంది. దాని సంకేతాలను సరైన సమయంలో అర్థం చేసుకుంటే, సమస్య నుంచి బయటపడొచ్చు. అలాంటి సంకేతం రాత్రిళ్లు చెమటలు, వేగంగా బరువు తగ్గడం. ఇలా కొన్నిసార్లు జరగడం సాధారణం. కానీ అలాంటి సమస్య తరచుగా సంభవిస్తే, మాత్రం వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఎందుకంటే ఇవి లింఫోమా సంకేతాలు కావచ్చు. ఇది క్యాన్సర్ రకం. వాతావరణం సాధారణంగా ఉన్నప్పుడు కూడా కొందరు రాత్రిళ్లు చెమటతో తడిసి పోయి



మేల్కొంటారు. చలి ప్రాంతాల్లో నివసించే వారిలో కూడా ఈ సమస్య రావచ్చు. విపరీతంగా రాత్రి చెమటలు రావడం అలసిపోయిన సందర్భాల్లో కూడా జరుగుతుంది. తరచూ ఇలా జరుగుతున్నట్లయితే విస్మరించడం ప్రమాదకరం. ఎందుకంటే ఇది లింఫోమా క్యాన్సర్ కావచ్చు. ఇది లింఫోసైట్లు, అంటే ఎర్ర రక్త కణాలను ప్రభావితం చేస్తుంది. మన శరీరంలో శోషరస వ్యవస్థ ఉంది. ఇందులో శోషరస కణుపులు, ప్లీహము, థైమస్, ఎముక మజ్జ ఉంటాయి. ఇక్కడ వివిధ రక్తకణాలు ఏర్పడతాయి. అనేక రకాల ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో ఈ కారకాలు చాలా ముఖ్యమైనవి. వీటికి సంబంధించిన క్యాన్సర్లలో దేనినైనా లింఫోమా అంటారు. లింఫోమా ఎందుకు సంభవిస్తుందో చెప్పడానికి ఇప్పటికీ స్పష్టమైన ఆధారాలు లేవు. అయితే లింఫోసైట్లు అని పిలువబడే కొన్ని కణాల వల్ల ఈ క్యాన్సర్ వస్తుంది. ఇవి బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. లింఫోసైట్ అభివృద్ధికి సంబంధించి వివిధ దశలలో సంభవించే జన్యు మార్పుల కారణంగా ఉత్పరివర్తనలు సంభవిస్తాయి.

## సంపూర్ణ ఆరోగ్యానికి పచ్చికొబ్బరి..

కొబ్బరి చట్నీ, సాంబార్ వంటి వివిధ ఆహారాలలో పచ్చి కొబ్బరి ప్రతిరోజూ ఉపయోగిస్తుంటాం. అయితే దీనిని పచ్చిగా తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. కొబ్బరిలో విటమిన్ ఇ, విటమిన్ బి, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్, మినరల్స్... వంటి ఆరోగ్యకరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికే కాదు అందం పోషణలో కూడా పనిచేస్తుంది. కొబ్బరిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు ఉబ్బరం, మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తాయి. జీర్ణక్రియ పనితీరును మెరుగుపరుస్తుంది. కొబ్బరిలో ఉండే విటమిన్లు, మినరల్స్ జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. చర్మంపై ముడతలు, ముఖంపై మచ్చలు పోగొట్టి సూర్యకిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది. కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, వివిధ విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పచ్చి కొబ్బరిని తినడం వల్ల ఆరోగ్యకరంగా బరువు తగ్గవచ్చు. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. అతిగా తినడం తగ్గిస్తుంది. ఇది అధిక కేలరీల తీసుకోవడం నిరోధిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పచ్చి కొబ్బరిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది.

అంటువ్యాధులు, వైరస్లు, హానికరమైన బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో కాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల దృఢత్వానికి తోడ్పడతాయి. అందువల్ల దీని రెగ్యులర్ వినియోగం బోలు ఎముకల వ్యాధితో సహా ఎముక సంబంధిత రుగ్మతలను నివారిస్తుంది.

## నోని పండు తింటే.. కలిగే బోలేడు ఆరోగ్య ప్రయోజనాలు

నోని పండు చూడటానికి బంగాళాదుంప ఆకారంలో, పసుపు, లేత ఆకుపచ్చ రంగులో ఉంటుంది. దీని లోపల చిన్నచిన్న గింజలు ఉంటాయి. ఈ పండులో విటమిన్ సి, బయోటిన్, ఫోలేట్, విటమిన్ ఇ, మొక్కల ఆధారిత ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన ఆర్గానిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంతోపాటు ఆరోగ్యకరమైన కణాలను ఆక్సీకరణం మరియు దెబ్బతినకుండా కాపాడతాయి. వ్యాయామానికి ముందు.. నోని జ్యూస్ తాగితే శరీరానికి పుష్కలంగా శక్తి అందుతుంది. శక్తి స్థాయిలను పెంచుతుంది, కండర కణాలు అరిగిపోకుండా కాపాడుతుంది. నోని పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది ఫైటో న్యూట్రియెంట్ల స్టోర్ హౌస్ అని అంటున్నారు. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి శరీరంలోని వివిధ జీవరసాయన ప్రతిచర్యలకు ఆహారాన్ని శక్తిగా మార్చడం ద్వారా సరైన జీవక్రియను సంరక్షించడంలో సహాయపడతాయి. నోని పండ్లలో.. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి, రక్తపోటును కంట్రోల్‌లో ఉంచడానికి, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడానికి, శరీరంలోని రక్త నాళాలు, రక్త ప్రసరణను ఆరోగ్యంగా ఉంచడానికి పొటాషియం సహాయపడుతుంది.

# ఇకపై ఆర్టీసీలో అన్ని ఎలక్ట్రిక్ వాహనాలే !

-మొదటిపేజీ తరువాయి

ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్ మరియు ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ శ్రీ ఎన్.బలరామ్, భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్ శ్రీమతి దేవజాని సందర్శనలో పాల్గొన్నారు.

తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి శ్రీ హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ శ్రీ షిగే రిజో కవహర, శ్రీ కనేట తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా, సోలార్ విద్యుత్తులో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యూయల్ సెల్ ,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తివంతమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ కూడా పెద్ద సంఖ్యలో కావలసి ఉందని, అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుంది కనుక రాష్ట్రంలో సంబంధిత యూనిట్ లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు, విద్యుత్ పొదుపు



మరియు నిల్వ ఉత్పత్తులు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని ఆయన సూచించారు. తెలంగాణను ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కి అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపుదిద్దాలని భావిస్తున్నామని, ఈ నేపథ్యంలో తోషిబా సేవలు అవసరమవుతాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు. తోషిబా ఉత్పత్తుల కేంద్ర సందర్శన ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సమీపంలోని తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్ ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్, థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బైన్లు, జనరేటర్ల తయారీ యూనిట్ ని పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాన్ని పరిశీలించారు."తెలంగాణలో తోషిబాను మరింతగా విస్తరిస్తాం.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు తోషిబా అధికారులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తాము తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున స్వయంగా కానీ రాష్ట్ర ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ ఇక్కడ తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత ఈవీ వెహికల్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుతామని, ప్లాంట్ విస్తరణకు ప్రయత్నిస్తామని తోషిబా అధికారులు తెలిపారు.అనంతరం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మరియు ఇతర అధికారుల బృందం సాయంత్రం నాలుగు గంటలకు బుల్లెట్ ట్రైన్ ద్వారా అక్కడికి సుమారు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒసాకా పట్టణానికి బయలుదేరింది. అక్కడ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ పానాసోనిక్ ప్రధాన కార్యాలయాన్ని, పరిశ్రమల్ని సందర్శించనున్నారు.ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్ ప్రపంచానికే ఆదర్శం ప్రజా రవాణా వ్యవస్థలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని శ్రీ భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. టోక్యో నగరం నుంచి ఆయన బుల్లెట్ ట్రైన్ లో మధ్యాహ్నం ఒసాకా పట్టణానికి బయలుదేరారు. 700 కిలోమీటర్ల పొడవైన ఈ రైలుమార్గాన్ని కేవలం కేవలం 2 గంటల 20 నిమిషాలలో బుల్లెట్ ట్రైన్ ద్వారా చేరుకున్నారు. ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా సాగిందని, ట్రైన్ లో సౌకర్యాలు ఎంతో బాగున్నాయని ఈ తరహా రవాణా వ్యవస్థను తెలంగాణలో కూడా అభివృద్ధి పరచడానికి పూనుకోవాలని రైల్వే శాఖను కోరనున్నట్లు శ్రీ భట్టి పేర్కొన్నారు.

# ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్

-మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ సీఎం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేని అసమర్థుడు అని కేటీఆర్ విమర్శించారు. డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టుకు రాహుల్ అనుమతి ఇచ్చారు. రేవంత్ రెడ్డి కాదు.. రాహుల్ గాంధీనే హైడ్రాను నడిపిస్తున్నారు. రాహుల్ వెనుకుండి పేదల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపిస్తున్నారు. కేవలం డబ్బుల కోసమే మూసీ ప్రాజెక్టును రాహుల్ చేపట్టారు. బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు..? మూసీ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్‌కు ఇస్తారో త్వరలో బయటపెడుతా. కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి.. కానీ బాధితుల కష్టాలు పట్టవా..? అని కేటీఆర్ నిలదీశారు.

**కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు లాంటిది**

కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు లాంటిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బంగారు బాతును ఒకేసారి కోసుకుతినాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. రేపు ఎల్బీనగర్‌లో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో పర్యటించేందుకు వెళ్తాం.. ఎవరైనా అడ్డు వస్తే ఏం చేయాలో అది చేస్తామని కేటీఆర్ అన్నారు. ఇక సూపర్ ధనిక మంత్రిపై దాడుల తర్వాత ఈడీ మౌనం ఎందుకు వహించింది..? ఐదు రోజులైనా ఈడీ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య బంధంలో ఇది ఒక నాటకమా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టుకు రాహుల్ గాంధీ అనుమతి ఇచ్చాడు. రేవంత్ రెడ్డి కాదు.. రాహుల్ గాంధీనే హైడ్రాను నడిపిస్తున్నారు. రాహుల్ గాంధీ వెనుక ఉండి



పేదల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపిస్తుండు. హైదరాబాద్ నగరంలో బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు చచ్చిపోతుంటే రాహుల్ గాంధీ ఎక్కడ చచ్చిపోయాడు? తెలంగాణలో చిన్నపిల్ల గాడు పిలిచినా సరే వస్తాను అని చెప్పిన రాహుల్ గాంధీ.. ఇప్పుడు ఎక్కడ సచ్చాడో చెప్పాలని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**కొండా సురేఖ దొంగ ఏడుపులు..**

**పెదబొబ్బలు దేనికి..? ప్రశ్నించిన కేటీఆర్**

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ దొంగ ఏడుపులు.. పెదబొబ్బలు దేనికి..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆమెపై ఎవరు మాట్లాడలేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు.

ఇదే సోషల్ మీడియాలో మాపైన ట్రోలింగ్ పేరుతో దాడి జరగడం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కొండా సురేఖ గతంలో ఉచ్చ ఆగడం లేదా అని అనలేదా..? ఇంకా ఆమె గతంలో మాట్లాడిన బూతు మాటలు గుర్తు తెచ్చుకోవాలి. గతంలో ఇదే కొండా సురేఖ మాట్లాడిన వీడియోలు పంపిస్తా మీకు కావాలంటే.. ఇదే కొండా సురేఖ హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేశారని కామెంట్లు చేశారు. ఆమె ఆరోపణలు చేసిన వాళ్లు మహిళలు కాదా? వాళ్లకు మనోభావాలు ఉండవా? మాపైన అడ్డగోలు ఆరోపణలు చేసినప్పుడు మా ఇంట్లో ఉన్న మహిళలు బాధపడలేదా? ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలన్నీ మీకు, మంత్రులకు పంపిస్తా.. వెంటనే ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్ వేసి కొండా సురేఖ, మంత్రులు కలిసి కడగాలి అని కేటీఆర్ సూచించారు.

**సూపర్ ధనిక మంత్రిపై దాడుల తర్వాత ఈడీ మౌనం ఎందుకు..?**


ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు వరుసగా రెండు రోజులు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లు, కార్యాలయాలపై దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఈడీ దాడులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. సూపర్ ధనిక మంత్రిపై దాడుల తర్వాత ఈడీ మౌనం ఎందుకు వహించింది..? అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఐదు రోజులైనా ఈడీ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య బంధంలో ఇది ఒక నాటకమా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈడీ వరుసగా రెండు రోజులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లు, కార్యాలయాలపై దాడులు చేస్తే కనీసం ఢిల్లీ పెద్దలెవరూ కూడా ఖండించలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సహచర మంత్రులు సైతం ముఖం చాటేసినట్టు స్పష్టంగా అర్థమవుతున్నది. ఈ అంశం ఇప్పుడు అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో చర్చనీయాంశంగా మారింది. ఇతర రాష్ట్రాల్లోని కాంగ్రెస్ నేతలు, ఆప్ వంటి కూటమి నేతలపై ఈడీ, సీబీఐ దాడులు జరిగితే కాంగ్రెస్ అగ్రనేతలు దర్యాప్తు సంస్థలు, కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడతారు. కానీ, పొంగులేటి విషయం లో సైలెంట్‌పై చర్చ జరుగుతున్నది.

## రేవంత్ బిగ్ టాస్క్

-మొదటిపేజీ తరువాయి


రేవంత్‌కు తోడుగా నిలబడడం లేదనే టాక్ నడుస్తోంది. దాంతో ఆ ఆరుగురి ఎంపిక ఆయన కనుసన్నల్లోనే జరగాలనే భావనతో రేవంత్ ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే.. సీఎంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న సందర్భంలో ఒకరిద్దరు మినహా మిగితా వారి నుంచి పెద్దగా స్పందన కనిపించడం లేదు. బీఆర్ఎస్, బీజేపీలు నేరుగా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తున్నప్పటికీ వాటిని వ్యతిరేకించే వారు కరువయ్యారు.అందుకే.. మంత్రివర్గం నుంచి రేవంత్ కు పెద్దగా మద్దతు లభించడం లేదనే టాక్ వినిపిస్తోంది. అయితే.. రేవంత్ సిఫారసులకు పలువురు సీనియర్లు అడ్డు పడుతున్నారని తెలుస్తోంది. జమ్ము ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం కూడా తెలంగాణ కేబినెట్‌పై పెద్దగా దృష్టి సారించడం లేదు. మరో నాలుగు రోజుల్లో ఎన్నికలు పూర్తికానున్నాయి. దాంతో ఇప్పుడు కేబినెట్ విస్తరణ అంశం తెరమీదకు వచ్చింది. ఇక నాన్చివేత ధోరణి అవలంబించకుండా.. ఏదో ఒకటి చేసి ఆ ఆరుగురిని ఎంపిక చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే.. అధిష్టానం నిర్ణయంలో సీఎం రేవంత్ సిఫారసులకు పెద్ద పీట వేస్తారా..? సీనియర్లకే ప్రాధాన్యత ఇస్తారా..? అనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ ఇచ్చిన పేర్లను ఫైనల్ చేసే అవకాశం ఉందని తెలుస్తున్నా.. రేవంత్‌కు ప్రిఫరెన్స్ ఇస్తే సీనియర్ల నుంచి ఎలాంటి వ్యతిరేకత వస్తుందా అని అధిష్టానం పెద్దలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా రాష్ట్రం ఆరుగురిని ఎంపిక చేసే అంశం మాత్రం కాంగ్రెస్ అధిష్టానానికి బిగ్ టాస్క్ అయింది.

# రాజస్థాన్ కేంద్రంగా సైబర్ నేరాలు



**హైదరాబాద్ :** అదంటే సినిమా కాబట్టి కాస్త లిబర్టీస్ ఉంటాయి. కానీ రియల్ లైఫ్ లో అలాంటి సంఘటన జరిగింది. చదువుతుంటే ఆశ్చర్యం అనిపించినప్పటికీ ఇది ముమ్మాటికి నిజం. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. జేబు తెలియకుండా పర్స్ కొట్టేసే థియరీని సైబర్ దొంగలు విజయవంతంగా అమలు చేస్తున్నారు. అయితే సైబర్ నేరగాళ్ల బారిన పడి కేవలం నిరక్షరాస్యులు మాత్రమే కాదు, చదువుకున్న వాళ్ళు కూడా మోసపోతున్నారు. డబ్బులను నష్టపోతున్నారు. షేర్ మార్కెట్ అని, క్రిప్టో కరెన్సీ అని, మీ ఇంట్లో మాదకద్రవ్యాలు ఉన్నాయని.. ఇలా రకరకాల కారణాలు చెప్పి సైబర్ మోసగాళ్ళు మోసం చేస్తున్నారు. ఇందుకోసం మ్యూల్ ఖాతాలు వాడుకుంటున్నారు. అలా డబ్బును ఆ ఖాతాల్లోకి మళ్లించుకుని.. ఆ తర్వాత డ్రా చేసుకుంటున్నారు. పోలీసులు రెస్పాండ్ అయ్యేలోపు తమ పని సులభంగా కానిచ్చేస్తున్నారు.. అయితే ఇటీవల తెలంగాణ సైబర్ పోలీసులకు ఈ తరహా ఫిర్యాదులు ఎక్కువ కావడంతో.. కొంతకాలంగా వారు సీరియస్ గా దృష్టి సారించారు. ఈ మోసాలు ఎక్కడ నుంచి జరుగుతున్నాయి? ఎవరు చేస్తున్నారు? ఏ ప్రాంతం నుంచి ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి? సైబర్ మోసగాళ్లు నగదును ఏ ఖాతాల మీదుగా తమ ఖాతాల్లోకి మళ్లిస్తున్నారు? అనే విషయాలపై పోలీసులు క్షుణ్ణంగా పరిశోధన సాగించగా మైండ్ బ్లాంక్ అయ్యే విషయాలు తెలిశాయి.ఈ మోసాలన్నీ కూడా రాజస్థాన్ కేంద్రంగా జరుగుతున్నట్టు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు గుర్తించారు. కొంతకాలంగా వారు పరిశోధన చేస్తుండగా వెల్లడైన వివరాల ఆధారంగా ఆపరేషన్ రాజస్థాన్ నిర్వహించారు. ఈ క్రమంలో వివిధ రూపాయలలో సైబర్ నేరాలకు పాల్పడిన 27 మంది నేరగాళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి భారీగా బ్యాంక్ చెక్ పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు.. అయితే వీరంతా కూడా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నెట్వర్క్ ఏర్పాటు చేసుకొని మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. అమాయకులను బురిడీ కొట్టించి, లేని పోనీ భయాలను సృష్టించి నగదు తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నట్టు సమాచారం. అయితే వారి వద్ద నుంచి కీలక ఆధారాలు సేకరించిన పోలీసులు.. మరింత లోతుగా ఈ కేసును దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.. అయితే ఈ నేరాలకు పాల్పడుతున్న వారంతా టెక్నాలజీపై విపరీతమైన పట్టు ఉన్న వారిని పోలీసులు చెబుతుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.అయితే తెలంగాణ ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీ విభాగాన్ని అత్యున్నతంగా ఆధునికీకరించడంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఒక ఫిర్యాదు అందిన వెంటనే స్పందిస్తున్నారు. సైబర్ మోసగాళ్ల డబ్బును తస్కరించకుండా ఉండేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వారు డబ్బులు డ్రా చేయకుండా బ్యాంకు ఖాతాలోనే ఫ్రీజ్ చేయించగలుగుతున్నారు.. సైబర్ పోలీసులు ఇలా ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ.. మోసగాళ్ల మాత్రం తమ నేరాలను తగ్గించడం లేదు. పైగా కొత్త కొత్త రూపాలలో అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు.

## కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా : హీరో నాగార్జున



**హైదరాబాద్ :** తన కుటుంబ సభ్యుల పట్ల నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై హీరో నాగార్జున ఎక్స్ వేదికగా స్పందించారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హీరో నాగార్జున పేర్కొన్నారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి అని కొండా సురేఖకు హితవు పలికారు. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండని సూచించారు. బాధ్యత గలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం అని నాగార్జున స్పష్టం చేశారు. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవలిసిందిగా కోరుతున్నాను అని కొండా సురేఖకు నాగార్జున పేర్కొన్నారు.

## బీజేపీ నూతన యాక్షన్ ప్లాన్..

-మొదటిపేజీ తరువాయి



వెల్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.." పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చడంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు. పరస్పర రాజకీయ విమర్శలు తర్వాత చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. పేదలకు అండగా ఉండటం కోసం జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. మీ కోసం మేము నిలబడతాం. రేపట్నుంచే కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్ బుల్డోజర్లకు అడ్డుగా నిలబడతాం. మీ ఆస్తులకు నష్టం జరగనివ్వం" అని హామీ ఇచ్చారు.

## హైడ్రా వాటినే కూల్చివేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

ఇంకా డీపీఆర్ రూపొందించని ప్రాజెక్టులో అవినీతి ఎలా జరుగుతుందో చెప్పాలని నిలదీశారు. మూసీని ప్రక్షాళన చేస్తామని గతంలో కేసీఆర్ కూడా చెప్పారని, ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ వాళ్లు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా కూల్చివేతలపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందన్నారు. తప్పుడు ప్రచారం చేసేవారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని చెరువులకు పూర్వవైభవం తీసుకు వస్తామన్నారు. కేసీఆర్ కనిపించడం లేదని, ఆయన ఎక్కడ ఉన్నారో చెప్పాలని కేటీఆర్‌ను ప్రశ్నించారు.

## కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలి.. హరీశ్‌రావు డిమాండ్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. మంత్రి కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ వాదనల్లో పసలేకే వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్న మార్గరెట్ థాచర్ కోట్‌ను ఈ ట్వీట్‌కు జతపరిచారు హరీశ్‌రావు. హీరో నాగచైతన్య విడాకులకు కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. హీరోయిన్లకు డ్రగ్స్ అలవాటు చేసిందే కేటీఆర్ అని ఆమె ఆరోపించారు. నాగచైతన్య, సమంత జంట విడిపోవడానికి కేటీఆర్ కారణమంటూ మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలపై నటుడు ప్రకాశ్ రాజ్ కూడా సోషల్ మీడియా వేదికగా మండిపడ్డారు. 'ఏంటీ సిగ్గులేని రాజకీయాలు.. సినిమాల్లో నటించే ఆడవాళ్లంటే చిన్నచూపా..? అంటూ ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొండా సురేఖ వ్యాఖ్యలను హీరో నాగార్జున కూడా ఖండించారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి అని కొండా సురేఖకు నాగార్జున హితవు పలికారు. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండని సూచించారు. బాధ్యత గలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం అని నాగార్జున స్పష్టం చేశారు. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవలిసిందిగా కోరుతున్నాను అని కొండా సురేఖకు నాగార్జున పేర్కొన్నారు.

## రుణమాఫీ ఆలస్యం కావడంపై జగ్గారెడ్డి వివరణ

**దేటా సరిగా లేకపోవడం వల్లే రుణమాఫీ ఆలస్యమవుతోందని వెల్లడి**

**ఇప్పటికే రూ. 18 వేల కోట్లు మాఫీ చేశామన్న జగ్గారెడ్డి**

**ప్రధాని మోదీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారా? అని ప్రశ్న**

రైతులకు రుణమాఫీ ఆలస్యం కావడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి స్పందించారు. తాము అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రుణమాఫీ చేశామని, డేటా సరిగా లేకపోవడంతో మిగిలిన రుణమాఫీ ఆలస్యమవుతోందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామన్నారు. ఆర్థికంగా ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రూ. 18 వేల కోట్లు మాఫీ చేశామన్నారు. దాచుకోవడానికి ఏమీలేదని, డేటా సరిగా లేకపోవడం వల్లే మిగిలిన రుణమాఫీ కాలేదన్నారు. రుణమాఫీ జరగలేదని బీజేపీ నేతలు ఇందిరా పార్క్ వద్ద దీక్ష చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో తన ఉనికిని పెంచుకోవడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందుకే తమ ప్రభుత్వంపై బురద జల్లుతోందన్నారు. విదేశాల నుంచి నల్లధనం తెస్తానని చెప్పిన ప్రధాని మోదీ దానిని తెచ్చారా? అని నిలదీశారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పారని, ఆయన చెప్పిన ప్రకారం ఈ 11 ఏళ్లలో 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని... కానీ, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని నిలదీశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న బీజేపీ ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని చెప్పి, రెట్టింపు చేశారని ఆరోపించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తులం రూ. 28 వేలుగా ఉన్న బంగారం ఇప్పుడు రూ. 1 లక్షకు పెరిగిందని మండిపడ్డారు. అన్నింటి ధరలు పెంచినా ప్రజలు తమనే గెలిపిస్తున్నారని బీజేపీ వాళ్లకు కళ్లు నెత్తికెక్కాయని ధ్వజమెత్తారు. బీజేపీ వాళ్లలా నటన తమకు రాదని, తాము ప్రాక్టికల్‌గా ఉంటామన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# అహింసతో భారతావనికి స్వేచ్ఛను ప్రసాదించిన మహనీయుడు బాపూజీ

**- చిట్కుల్లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి భారత దేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మహాత్మ గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నీలం మధు ముదిరాజ్ ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించడం కోసం అహింసా పద్ధతిలో శాంతియుతంగా పోరాటం చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. అలాంటి మహోన్నత బాపూజీ మార్గం నుంచి నేటి యువత స్ఫూర్తి పొంది ఆయన బాటలో పయనించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈఓ కవిత , మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజి ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, పటాన్ చెరువు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డపోతారం నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్,వి నారాయణరెడ్డి,కృష్ణ,చాకలి వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే బతుకమ్మ సంబరాలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... తెలంగాణలో మాత్రమే జరుపుకుని ప్రత్యేకమైన పండగ"బతుకమ్మ"పకృతిని పుష్పాలను దేవతలుగా కొలుస్తూ తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మ సంబరాల సందడి మొదలైంది. సబ్బండ వర్గాలు ఏకత్వ స్ఫూర్తిని చాటుతూ అంగరంగ వైభవంగా నిర్వహించే పూల పండుగ బుధవారం నుంచి ప్రారంభం కానున్నది. దుర్గా నవరాత్రులతో పాటు కొనసాగి ఈ వేడుకలను తమ పుట్టింట్లో జరుపుకో దానికి మహిళలు తమ సొంత గ్రామాలకు పట్టణాలకు చేరుకొని, చిన్నలు పెద్దలు తేడా లేకుండా బతుకమ్మ పండుగ వేడుకల్లో మహిళలు అందరూ పాల్గొంటారు. అలాగే సంగారెడ్డి లోని పట్టణంలో నేటి నుంచి బతుకమ్మల పండుగ వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి ఒక్కొక్క వార్డుల్లో బతుకమ్మ సంబరాలు చేసుకుంటున్నారని పూర్వకాలం నుంచి వచ్చినటువంటి ఈ ప్రత్యేక పండుగను అందరూ కొనసాగించాలని బతుకమ్మను ఆడుతున్నటువంటి మహిళలు తెలిపారు. తంగడపువ్వు భోగి పువ్వు మరియు బంతిపూలతో పేర్చినటువంటి బతుకమ్మను గంగమ్మ వాడికి చేర్చడంలో మహిళల ప్రాధాన్యత ఎక్కువ ఉంటుందని మహిళలు తెలిపారు. తెలంగాణలోని జరుపుకునే ప్రత్యేకమైన పండుగ మహిళలకు ఒక విశిష్టత ఉంటుందని వారు తెలిపారు బతుకమ్మ దసరా పండుగ సందడి మొదలైనప్పటి నుంచి బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకుంటారు విద్యార్థులు హాస్టల్ నుంచి సగా గ్రామాలకు చేరుకొని రద్దీగా ఏర్పడి గ్రామాల్లో బతుకమ్మ పండుగ పురస్కరించుకొని తంగేడు గునుగు వివిధ రకాల పూల సేకరణలో నిమగ్నమైతు పండుగను ఘనంగా జరుపుకుంటారు.

# గాయపడిన హోంగాడు చికిత్స కర్చు ప్రభుత్వమే భరిస్తుంది కలెక్టర్ వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లాలో కొండాపూర్ మండల్ మల్కాపూర్ విలేజి పెద్దచెరువు లో భవనం కూల్చివేతలో గాయపడిన హోంగార్డు గోపాల్ కి చికిత్స ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్ వల్లూరు ప్రాంతీ, ఎస్పీ రూపేష్ తెలిపారు. హైదరాబాదులో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గోపాలను బుధవారం వారు ప్రమర్శించారు. గోపాల్ ను రెండు రోజుల్లో డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు చెప్పినట్లు పేర్కొన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రి దేవి వారి వెంబడి ఉండి పరీక్షించారు. సోషల్ మీడియాలో ఎవరు ఎన్ని మాటలు చెప్పినా నమ్మొద్దని గోపాల్కు సరైన వైద్యం చేస్తున్నామని అన్ని ఖర్చులు గవర్నమెంట్ ఏ కట్టుకుంటుందని కలెక్టర్ తెలిపారు

# సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అమరులైన సభ్యుల సంస్మరణ సభ...

**- హాజరైనా ఎంపీ ఈటెల రాజేందర్, ఎంఎల్ఏ మల్ల రెడ్డి**



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ...నాగారం ధమ్మాయిగూడ లో సినియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరులైన సభ్యుల సంస్మరణ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి మేడ్చల్ బిజెపి కంటెస్టెంట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ 9 సంవత్సరాల క్రితం 11 మందితో ప్రారంభమై ఈరోజు 500 పైచిలుకు సభ్యులుగా ఉన్నారు. ఈ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ని ప్రారంభించిన కృష్ణ స్వామిని అభినందించారు. పితృపక్షం లో వచ్చే అమావాస్య రోజు పెద్దలకు తిల తర్పణం (పెద్దలకు బియ్యం ఇవ్వటం) అంటారు అలాంటిది కొందరు వివిధ దేశాల్లో ఉన్న కారణంగా కనీసం ఇవ్వలేని అటువంటి వారు వారి తల్లిదండ్రులకు సమిష్టిగా దాదాపు 20 మంది కి అమావాస్య రోజున తిల తర్పణం ఇచ్చి వారికి గౌరవార్థం భోజన ఏర్పాట్లు చేయడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ జిల్లాల తిరుమల్ రెడ్డి నాగారం మున్సిపల్ జనరల్ సెక్రెటరీ రామక్కపేట రవీందర్ రెడ్డి గాలి సంపత్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,కార్యదర్శులు నిమ్మలా శ్రీనివాస్ , బండారు శ్రీకాంత్ యాదవ్ ,సీనియర్ నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్, మొకు జగన్మోహన్ రెడ్డి, మాజీ వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్ మరియు బిజెపి కార్యకర్తలు. బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అన్నం చంపిన తమ్ముడు సంగారెడ్డిలో దారుణం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా పట్టణంలోని లాల్ సబ్ బడ్డలు మంగళవారం రాత్రి దారుణం చోటు చేసుకుంది పట్టణ ఎస్ఐ భాస్కర్ రెడ్డి కథనం ప్రకారం మద్యం మత్తులో ఉన్న షాహిద్ (46) ను తమ్ముడు రఫిక్ (40) కళ్ళు సీసాతో కొట్టి హత్య చేశాడు. తనను, తన భార్యను అన్నా సూటిపోటి మాటలతో రెండు సంవత్సరాల నుంచి బాదిస్తున్నాడని ఆ బాధ భరించలేక మేనకు హత్యకు పాల్పడినట్లు అంతకుడు రఫిక్ తెలిపారు. ప్రతి చిన్న వైశ్యానికి మాటల మధ్య యుద్ధం తగలాడేదని రవి తెలిపారు. ఎన్నిసార్లు చెప్పినా వినకుండా భార్యను నన్ను వేధించేవాడని ఆయన తెలిపారు. పోలీసులు రఫిక్ ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



# ఏటీఎం దగ్గర డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తి రిమాండ్

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మెదక్ అంజనేయులు గత నెల 14/09/2024 నాడు మెదక్ టౌన్ పి.ఎస్ ఎదురుగా గల ఎస్బిఐ ఎటిఎం వద్ద 5000/- రూపాయలు డిపాజిట్ చేయడానికి వచ్చిన వ్యక్తి దగ్గరికి వచ్చి నాకు నగదు అవసరం ఉందనీ, ఫోన్ పే చేస్తా అని డబ్బులు తీసుకుని ఫోన్ పే చేయకుండా మోసం చేసిన వ్యక్తి( బేగరి అరవింద్ తండ్రి రాములు గ్రామం ముస్లాపూర్ మండలం అల్లాదుర్గ ని బుధవారం నాడు పోలీసులు అరెస్టు చేశారు. ఏటీఎం సెంటర్ల దగ్గర డిపాజిట్ చేయడానికి వచ్చిన వ్యక్తులను నమ్మించి డబ్బులు పంపిస్తానని చెప్పి వారి దగ్గర డబ్బులు తీసుకొని వారికి డబ్బులు వచ్చినట్టుగా తప్పుడు మెసేజ్ పంపుతాడు. ఇతనిపై గతంలో నాలుగు వివిధ పీఎస్ లలో కేసులు నమోదయ్యాయి. బుధవారం ఈ నేరస్తుడిని జ్యుడీషియల్ రిమాండ్ కై కోర్టుకు పంపించారు. ఏటీఎం దగ్గర డిపాజిట్ చేయడానికి గానీ, డబ్బులు తీసుకోవడానికి గానీ వచ్చినప్పుడు అపరిచితుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పట్టణ సీఐ నాగరాజు తెలిపారు.



# సివరాజ్ పైప్ లైన్ వ్యర్థాల తొలగింపు వాహనాలను ప్రారంభించిన కార్పొరేటర్లు

కూకట్ పల్లి అక్టోబర్ 2(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం కె పి హెచ్ బి డివిజన్ 9వ ఫేస్ లో జలమండలి కార్యాలయం వారి ఆధ్వర్యంలో సీవరేజ్ పైప్ లైన్ వ్యర్థాలు తొలగింపు మరియు ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం భాగంగా దానికి సంబంధించిన వాహనాలను ప్రారంభించిన కె పి హెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బాలాజీ నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష. ఈ సందర్భంగా మాట్లాడుతూ 90 రోజులు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నడుస్తుందని వివరించారు ఈ కార్యక్రమంలో డీజీఎమ్ షంషీర్, వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, బాలాజీ నగర్ డివిజన్ వాటర్ వర్క్స్ మేనేజర్ వైష్ణవి, మరియు జలమండలి సిబ్బంది పాల్గొన్నారు.



# మాత్మ గాంధీ కి నివాళులు అర్పించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని గంజి మైదానంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు బుధవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను బిజెపి ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్నటువంటి స్వేచ్ఛ భారత్ అనే కార్యక్రమం 11 సంవత్సరాల నుంచి చేపడుతున్నామని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో స్వేచ్ఛ రైత భారత దేశంగా మార్చాలని ఆయన ఆశయ సాధనాలకు గాంధీ గారు పెట్టుకున్నటువంటి అద్దాలను స్వేచ్ఛ భారత్గా మలిచారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛ భారత్ అనే నినాదంతో ముందుకు నడవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్ బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు రాజేష్ పాండే బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయుల గుండెల్లో స్వేచ్ఛ వాయువులు నింపిన మహనీయుడు మహాత్మా గాంధీ



కూకట్ పల్లి అక్టోబర్ 02 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి లో భరత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి భారతీయులందరిచే ఆదరింపబడే ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు గాంధీ అని, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి భరతమాత దాస్య శృంఖలాలను తెంచి కోట్లాది మంది భారతీయుల గుండెల్లో స్వేచ్ఛా వాయువులను నింపిన మహనీయుడు మహాత్మా గాంధీ అని, విశ్వమానవాళికి శాంతి, అహింసా సిద్ధాంతాలను ప్రబోధించి అవి మాత్రమే సుఖంగా, సంతోషంగా, స్థిరంగా ఉంచగలవని సందేశాన్నిచ్చి అనేక వర్ధమాన దేశాల చరిత్రలను ప్రభావితం చేసిన మహోన్నతుడు గాంధీ అని అన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టి.కుమార్ రావు, ఫిషర్ మెన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, చరణ్ కౌశిక్ యాదవ్, వచన్, ఏఎంసి చైర్మన్ కొండకింది పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే



వాన్తవ తెలంగాణ న్యూన్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) మెదక్ జిల్లాలో డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే నిర్వహణలో భాగంగా తాసిల్దార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్, మున్సిపాలిటీ వార్డ్.అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టుటలో భాగంగా జిల్లాలోని సంబంధిత ఆర్డీవోలు, తాసిల్దార్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు మున్సిపాలిటీ వార్డు అధికారులకు డిజిటల్ ఫ్యామిలీ కార్డుసర్వే నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు . మాట్లాడుతూ అక్టోబర్ 3 వ తేదీ ఉదయం నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎలాంటి లోపాలు లేకుండా డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే క్షేత్రస్థాయి (డోర్ టు డోర్) పరిశీలన పూర్తి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనే రేపు ఉదయం 10 గంటల నుండి సర్వేప్రక్రియమొదలు.కావాలన్నారు. ముందుగా గ్రామాలలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. తద్వారా గ్రామంలో ఉన్న ప్రజలందరూ వారి వారి కుటుంబ సభ్యులకు తెలియపరచుకుని ఆధారాలతో సిద్ధంగా ఉంటారని సర్వే నిర్వహణ సులభతరం అవుతుందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణ పరిశీలన మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిగా దాసరి హరిచందన (ఐఏఎస్) వారిని ప్రభుత్వ నియమించిందని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో ఏ ఏ అంశాలను పొందుపరచాలన్న వివరాలను నివేదిక రూపంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. అక్టోబరు మూడో తేదీ నుంచి ఏడో తేదీ వరకు అయిదు రోజుల పాటు నిర్వహించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలోకుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులుచేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలనిఎటువంటి పొరపాట్లకు తావివ్వవద్దని చెప్పారు. ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వాహణలో ఇలాంటి సమస్యలు తలెత్తిన తమకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, నరసాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఈ డిస్టిక్ మేనేజర్సందీప్ ,సంబంధిత మెదక్ జిల్లా మండల తాసిల్దారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గాంధీ జయంతి వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేత**

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి ఆంజనేయులు హవేలీ ఘనపూర్ మండలం బూర్గుపల్లి గ్రామం లోని గాంధీ విగ్రహానికి బుధవారం పూలమాలవేసి నివాళు లర్పించిన మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధముగా అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వేచ్ఛ స్వతంత్రం తీసుకొచ్చారని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే ప్రజలు సమానత్వంతో గ్రామ స్వరాజ్యాన్ని సాధిస్తామని అన్నారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహాత్ముడు కలలు కన్నా సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, హింస వాదాన్ని వీడనాడి అహింసా వాదంతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. పేదవారికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో చొరవ తీసుకొని ప్రతి ఒక్క లబ్ధిదారులకు చెక్కులు అందే విధంగా చొరవ తీసుకుంటున్నారన్నారు. ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లవేళ అందుబాటులో ఉంటానని ఏ కష్టం వచ్చినా సొంత బిడ్డలా చూసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కరు శ్రీనివాస్, మోల్ సబ్, పరశురాంగౌడ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ,ఎంపీటీసీలు యువ నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## 15లోగా జర్నలిస్టులు అందరి వివరాలు సేకరణ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లాలో ముఖ్యంగా జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉన్నటువంటి అర్హులైన జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలను మంజూరు చేయడమే లక్ష్యంగా వివరాలను సేకరిస్తున్నామని దరఖాస్తు ఫారాలను ఈనెల 15 లోపు సమర్పించాలని టీజీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సంగారెడ్డి శాఖ జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. బుధవారం సంగారెడ్డిలోని ఐబి లో అప్లికేషన్ ఫామ్లను విడుదల చేశారు ఈ వివరాలను రాష్ట్ర యూనియన్ కు అందజేస్తామని పేర్కొన్నారు. యాదగిరి మాట్లాడుతూ అడవులైనటువంటి అందరికీ ఇళ్ల స్థలాలు తప్పకుండా ఇస్తారని ఈ యొక్క కాంగ్రెస్ గవర్నమెంట్ లో అందరికీ ఇల్లు వస్తాయని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఇష్టము ఇష్టమని ఇవ్వకపోవడంతో ఉన్నటువంటి ప్రభుత్వం జర్నలిస్టులకు అందరికీ తప్పకుండా ఇండ్లు ఇస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## గుర్తుతెలియని యువతి మృతదేహం లభ్యం



కూకట్ పల్లి అక్టోబర్ 02 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి లో బుధవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యం కూకట్‌పల్లి సి ఐ ముత్తు తెలిపిన వివరాల ప్రకారం పెట్రోల్- %××% మొబైల్ డ్యూటీ నిర్వహిస్తున్నా డ్రైవర్ మొగులయ్యకి 10: 30 గంటల సమయంలో అతనికి కే పీ హెచ్ బి పోలీస్ స్టేషన్ పెట్రోల్ మొబైల్ %- ×% నుండి సమాచారం అందింది ఒక దయల్ వచ్చినట్లు తెలియజేసారు. కూకట్‌పల్లిలోని లోధా అపార్ట్‌మెంట్స్ సమీపంలోని కేపీహెచ్‌బీ 5వ ఫేజ్‌లోని తెలంగాణ దశాబ్ది పార్కు ముందు ఉన్న పొదల్లో ఒక మృతదేహం పడి ఉంది, వెంటనే వారు అక్కడికి చేరుకుని, చెత్తలో ఒక మహిళ మృతదేహం పడి ఉందని గుర్తించారు. యువతి వయసు సుమారు 25- 30 సంవత్సరాలు ఉంటుంది నలుపు రంగు ప్యాంటు, బ్రౌన్ కలర్ లోదుస్తులు, ధరించి ఉందిని ఆమె ఛాతీ యొక్క ఎడమ వైపున లక్కీ టాటూ ఆమె ఎడమ చేతిలో ఒక పచ్చబొట్టు కూడా కలిగి ఉందిని గుర్తించారు. కూకట్ పల్లి పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## అక్రమ మాంసం విక్రయాలు...

### - పలు మాంసం దుకాణాలకు జరిమానాలు...



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహరబాద్ మండలంలో మాంసం దుకాణాల పై అధికారుల దాడి... రెండు గ్రామాల్లో అక్రమంగా అమ్ముతున్న మాంసం గుర్తింపు ఒక్కరికీ 4,000 వేల చొప్పున పలువురికి జరిమాన . అక్టోబర్ 2 ఎంతో ఘనంగా నిర్వహించుకునే జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకల రోజు మాంసం దుకాణాలు మద్యం దుకాణాలు బంద్ చేయాలని ప్రభుత్వ ఆదేశాలను కొందరు వ్యాపారులు తుంగలో తొక్కుతూ ధిక్కరణ చేశారు. మనోహరబాద్ మండల%శీ%లోని కుచారాం, ముప్పిరెడ్డిపల్లి గ్రామాలతో పాటు మటన్ ,చికెన్ దుకాణాలపై దాడులు నిర్వహించి ఒక్కరికీ 4,000 వేల చొప్పున జరిమానలు విధించినట్టు ఎంపీఓ లక్ష్మి నర్సింలు తెలిపారు. అలాగే తూప్రాన్ మండలంలో పిచ్చలవిడిగా మాంసం విక్రయాలు జరిగిన పట్టించుకోని అధికారులు , పోలీసులు పాల్గోన్నారు

## దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: దసరా నవరాత్రులు పురస్కరించుకొని అమ్మవారి విగ్రహ ఆగమన కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని శివాజీ పుత్ర యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహ ఆగమన కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య నవరాత్రులలో నిర్వహించుకోవాలని కోరారు. ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వేచ్ఛ భారత్ ఈ సేవా కార్యక్రమం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి పట్టణంలోని గంజి మైదానంలో బిజెపి ఆధ్వర్యంలో స్వేచ్ఛాయి సేవా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి శ్రీపురం పట్టి రోడ్డును శుభ్రం చేశారు వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వేచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వేచ్ఛ భారత్ అంటే ఎవరు పని వారు చేసుకోవడం ఎవరు గల్లి వాళ్ళు శుభ్రం చేసుకోవడం అని ఆయన తెలిపారు అంటే నెలలో ఒకసారి శుభ్రంగా చేసుకుంటే మన పరిసర ప్రాంతాలు అన్నీ బాగుంటాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ప్రతి జిల్లాలో ప్రతి వార్డుల్లో ఎక్కడ చూసినా పేరకపోయినటువంటి చెత్తను నెలలో ఒక్కసారైనా మనము చీపుర్లు పట్టి రోడ్డును శుభ్రం చేసి చెట్ల పెంపకాన్ని పెంచితే స్వేచ్ఛ భారత్ అవుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి విషయాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆదేశాల మేరకు స్వేచ్ఛ ఈ సేవా కార్యక్రమం ప్రారంభించామని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలిపారు. అన్ని పార్టీల కంటే ముందు బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముందంజలో ఉందని ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మరియు మాజీ ఎంపీ బీవీ పాటిల్ రఘునందన్ రావు. అలాగే సంగారెడ్డి అధ్యక్షులు దేశ్పాండే బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోంగార్డుకు మెరుగైన వైద్యం అందిస్తున్నాము.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం... సంగారెడ్డి జిల్లాలో కొండాపూర్ మండల్ మల్కాపూర్ విలేజి వద్ద పెద్ద చెరువులో భవనం కూల్చివేతలో గాయపడిన హెూంగార్డు గోపాల్ కు మెరుగైన వైద్యం అందుతుందని జిల్లా పోలీసు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దుర్గారెడ్డి మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్వయంగా ఎస్పి రూపేష్ దగ్గరుండి హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారని తెలిపారు. పోలీస్ శాఖ అతనికి అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన తెలిపారు. ఒకటికి రెండు చెప్పుకుంటూ సోషల్ మీడియా కొందరికి కొమ్ము కాస్తుందని దుర్గారెడ్డి తెలిపారు. ఇలాంటి వార్తలు వాస్తవం కాదని స్వయంగా సంగారెడ్డి జిల్లా ఎస్పిదగ్గర ఉండి ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించడం గర్వమైన విషయమని ఆయన తెలిపారు. ఇతర పార్టీలు అసత్య ప్రచారాలు చేయడం అధికారిని ఆయన కోరారు.


## మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళర్పించిన బిఆర్ టి యూ నాయకులు

మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి శివకుమార్, సత్యం అహింస అనే ఆయుదాలతో భారత స్వాతంత్ర్య పోరాటం చేసిన నాయకుడు మహాత్మా గాంధీ, మేడ్చల్ జిల్లా బిఆర్ టి యు కార్మిక సంఘం అధ్యక్షులు సంబు ప్రభాకర్ కొనియాడారు. మహాత్మా గాంధి జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ నూలు వడుకుతూ, మురికివాడలు శుభ్రం చేస్తూ సామాన్యులలో సామాన్యుడిగా కలిసి పోయి స్వాతంత్ర్య పోరాటాన్ని నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో శీల ఫోం ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ సిరాజుద్దీన్, శ్రీనాథ్, చిల్ల నవీన్ కుమార్, నరేష్, భీమ్ నాయుడు, స్మరణ కుమార్, జయ జ్యోతి లంక, ప్రభాకర్, ఎర్రయ్య, లక్ష్మి, మరియు శీల ఫోం ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## జాతిపితకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఘన నివాళి

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్ పార్క్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అనంతరం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ గౌడ్ నాయకులు తదితరులు పాలొన్నారు.



## ప్రజా సమస్యలు విశ్వవిస్తే పోరాటం తప్పదు సిఐటియు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా లో ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తే పోరాటం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి. జయరాజ్ అన్నారు. సంగారెడ్డి కేవలం కిషన్ భవన్ లో ముఖ్య కార్యదర్శిగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు నిర్వహించిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. %ు% హామీ ఇచ్చిన పనులు చేయకపోతే అన్ని మండలాలు తిరిగి అందర్నీ ఏకం చేసి తప్పనిసరిగా డిమాండ్లకు అతీతంగా కలెక్టరేట్ ను ముట్టనిస్తామని ఆయన తెలిపారు. చిన్న చిన్న హామీలు ఇచ్చి కూడా ప్రజలకు ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు లేకుండా నెరవేర్చాలని ఆయన తెలిపారు.

## ఎంఆర్ ఆధ్వర్యంలో గాంధీజీ కి ఘన నివాళులు




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహాత్మా గాంధీ 155 జన్మదిన వేడుకలలో పాల్గొనడం మనకు సంతోషంగా ఉందని జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మేనేజర్ పరంధామన్ తెలిపారు తూఫ్రాన్ మున్సిపల్ పరిధిలో గల మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద గల జి.యం.అర్ పోచంపల్లి హైవేస్ కార్యలయంలో జి.యం.ఆర్ వరలక్ష్మి రక్షా సెక్యూరిటీ సర్వీసెస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 155 జయంతి సందర్భంగ నివాళులు అర్పించి గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రక్ష సెక్యూరిటీ సర్వీసెస్ ప్రతినిధి చరణ్ కుమార్ స్వచ్ఛతా హి సేవ (స్వచ్ఛ భారత్) కార్యక్రమంలో భాగంగా స్వేచ్ఛా భారత్ నుండీ స్వచ్ఛ భారత్ వైపు ఓ అడుగు ముందుకు వేద్దాం అని సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఫ్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ రహదారుల సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించడం, శ్రమదానం, మొక్కలు నాటడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పాఠశాల కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయడం స్వచ్ఛభారత్ కరపత్రాలను పంపిణీ చేయడం వివిధ కార్యక్రమాలను జిఎంఆర్ పోచంపల్లి హైవేస్ మరియు రక్షా సెక్యూరిటీ సర్వీస్ సిబ్బంది సహకారంతో దిగ్విజయంగా పూర్తి చేసుకున్నమని సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మేనేజర్ పరంధామన్ మరియు వరలక్ష్మి ఫౌండేషన్ ఫ్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ కుడిపూడి శ్రీనివాస్, రక్ష ఏ ఎస్ ఓ చరణ్ కుమార్, పర్ఫెక్ట్ సర్వీసెస్ కాంట్రాక్టర్ సూపర్వైజర్ రమేష్, జి.యం.ఆర్ హైవేస్ మరియు రక్షా సిబ్బంది పాల్గొన్నారు

## మాత్మ గాంధీ మార్గంలో అందరూ నడుచుకోవాలి జిల్లా కలెక్టర్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... మాత్మ గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉన్నటువంటి ఆయన విగ్రహానికి గాంధీజీకి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ మాత్ముని ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. స్వరాజ్యం స్థాపించిన బాబూజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సాకారం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు. మహాముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అని అన్నారు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి సత్యాగ్రహం అహింసా పద్ధతులను ఆయన పాటిస్తూ దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహా నీడని భారతదేశం విభిన్న వైద్యం కలిగిన దేశంగా అనేక జాతులు, మతాలు కులాలు సంస్కృత సమ్మేళనంలో ఉన్న కూడా అందర్నీ ఒకే తాటిపైకి తెచ్చిన వ్యక్తి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో నడుచుకోవాలని ఆమె తెలిపారు.



## శంకర్‌పల్లి మున్సిపాల్టీ ఆవరణలో గాంధీ జయంతి...

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లో నీ శంకర్‌పల్లి మున్సిపాల్టీ ఆవరణలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గాంధీ అహింసా మార్గంతోనే దేశానికి స్వాతంత్రం సాధించామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత...
## మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా హి 2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి లో నీ అగ్రికల్చర్ మార్కెట్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం మొక్కలు నాటితే సరిపోదని చెట్లుగా ఎదిగేంత వరకు పరిరక్షించినప్పుడే బాధ్యత నెరవేరినట్లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ కి ఘన నివాళులు



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కోనయిపల్లి ( పిటి ) గ్రామంలో గ్రామ సెక్రెటరీ తొ కలిసి గ్రామ యువకులు పలువురు గ్రామస్తులు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మ గాంధీ చిత్రపటానికి ,విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధముగా అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం తీసుకొచ్చారని తెలిపారు.విద్య, ఆర్థిక, కుల సమానత్వంతోనే గ్రామస్వరాజ్యం సాధ్యమని అన్నారు. గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావ్యక్తి అన్నారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న నవసమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు. హింసావాధాన్ని విడనాడి అహింసావాదంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ , తిరుపతి, ఆశ వర్కర్ గీత , నిరంజన్ దాస్, రాజు, యశ్వంత్, మహేష్, సందీప్, గురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) అహింసా పద్ధతిలో మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుడు, ఈ దేశం గర్వించదగ్గ వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ హాలులో జాతిపిత మహాత్మా గాంధీ 155 జయంతిని పురస్కరించుకొని సంబంధిత శాఖల అధికారులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ జయంతిని ఉద్దేశించి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రవి అస్తమించే బ్రిటి సామ్రాజ్యాన్ని ఎదిరించి సత్యాగ్రహం , అహింసా పద్ధతులు ద్వారామన దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహనీయుడన్నారు. భారతదేశం విభిన్న వైవిధ్యం కలిగిన దేశంగా అనేక జాతులు మతాలు కులాలు సంస్కృతుల సమ్మేళనంతో ఉన్నా కూడా అందర్నీ ఒకే తాటిపైకి తెచ్చిన వ్యక్తి అన్నారు. గాంధీజీ రచనలు కార్యక్రమాల ద్వారా ప్రజలు చైతన్యం కావాలని చెప్పారు.ఆయన రచించిన పుస్తకాలు చదవడం ఉపన్యాసాలు వినడం ద్వారా స్ఫూర్తి ని పొందవచ్చు అని చెప్పారు మన దేశం సుభిక్షంగా ఉండటానికి కారణం ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే అని కొనియాడారు ప్రస్తుత యువత ఉద్యోగులు గాంధీజీ రచనలు చదివి నేటి సమాజానికి చైతన్య పరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి విజయలక్ష్మి, సంబంధిత ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళు అర్పించిన జనసేన నాయకులు

కూకట్ పల్లి అక్టోబర్ 02(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం లోని జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కే పీ హెచ్ బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో మరియు కె పి హెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ -1లో గాంధీ విగ్రహం వద్ద కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమారు నేతృత్వంలో జనసైనికులు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యనిర్వాహక జనరల్ సెక్రటరీ మండల దయాకర్ , కూకట్ పల్లి జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్లు కొల్లా శంకర్ , గడ్డం కిషోర్ నాగరాజ్ , డివిజన్ ప్రెసిడెంట్ కలిగినీడి ప్రసాద్ , దాసరి వెంకట్ ,అడబాల షణ్ముఖ , పోలే బోయిని శ్రీనివాస్ ,పులగం సుబ్బు, నరేష్ ,సూర్య, క్రాంతి,గోపికృష్ణ ,చలపతి, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



## తారా కళాశాలలో ముగిసిన స్వచ్ఛత హి సేవ పక్షోత్సవా లు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో 17 సెప్టెంబర్ 2024 నుండి అక్టోబర్ రెండు 2024 వరకు కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాలు నేటితో తారా కళాశాలలో ముగిసినాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. దేశంలో స్వచ్ఛతపై ప్రజలలో అవగాహన కల్పించి, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణంలో నాణ్యతను పెంచడానికి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమమని తెలిపినారు. తమ కళాశాలలో ఈ 15 రోజులపాటు స్వచ్ఛతపై అవగాహన కల్పించుటకు విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన, క్విజ్ , పర్యావరణం పై పెయింటింగ్ వంటి పోటీలను నిర్వహించడం, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించడం, కళాశాల మరియు పబ్లిక్ ప్రదేశాలలో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించడం, స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో శ్రమదానం ద్వారా చెత్తాచెదారాన్ని తొలగించడం మరియు పర్యావరణంలో నాణ్యతను పెంచడానికి హరితహారం లో భాగంగా చెట్లను నాటి వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులకు అప్పగించడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపినారు. అదేవిధంగా తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛత ఈ సేవ పైన ప్రజలలో అవగాహన కల్పించుటకు ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు ర్యాలీలను నిర్వహించడం జరిగిందని, ప్రజలు యువత విద్యార్థులలో స్వచ్ఛత పైన దాని యొక్క అవసరము పైన అవగాహన కల్పించుటకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపినారు ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వాణి, డాక్టర్ జ్యోష్ణ ,డాక్టర్ సుమతి, డాక్టర్ సదయ కుమార్, సీనియర్ అజ్ఞాపక బృందము ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి ఆ అధికారి డాక్టర్ విజయ తదితరులు పాల్గొన్నారు.



## తారా కళాశాలలో అంతర్జాతీయ అహింసా దినోత్సవం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ అహింసా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సత్యం, అహింస, ధర్మం అనే ఆయుధాలతో పోరాడి, దేశంలోని పౌరులందరినీ సమైక్యం చేసి భారత స్వాతంత్ర ఉద్యమాన్ని నడిపి, భారతదేశానికి స్వాతంత్రం తెచ్చి జాతిపితగా పిలవబడిన వ్యక్తి మహాత్మా గాంధీ అని తెలిపినారు. ప్రపంచానికి శాంతి, అహింస, సత్యం, ధర్మాలను పరిచయం చేసిన మహా వ్యక్తి మహాత్మా గాంధీ అని ,ప్రపంచ శాంతి లో భారతదేశం అన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శమని, అటువంటి దేశంలో జన్మించడం మన అందరి అదృష్టమైన తెలిపినారు. నేటి యువత మహాత్ముడు చూపిన బాటలో నడిచి, అతని ఆశయాలను సాధించుటకు, మహా త్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించుటకు కృషి చేయాలని, భవిష్యత్తు తరాలకు మహాత్మా గాంధీ ఆదర్శాలు, ఆశయాలను వ్యాప్తి చేసే బాధ్యత నేటి యువతరానిదే అని తెలిపినారు. అదేవిధంగా స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మా గాంధీ అనుచరులుగా మారి స్వాతంత్రం తరువాత రైల్వే మంత్రిగా హోమ్ మినిస్టర్గా ప్రధాన బాధ్యతలు నిర్వహించి ,నెహ్రూ తర్వాత ప్రధానమంత్రిగా దేశానికి సేవలు అందించిన మహా వ్యక్తి లాల్బహదూర్ శాస్త్రి అని తెలిపినారు. 1965 లో జై జవాన్ జై కిసాన్ నినాదముతో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో భారతదేశాన్ని ముందుకు నడిపి దేశానికి విజయాన్ని అందించిన మహా వ్యక్తి లాల్బాహదూర్ శాస్త్రి అని తెలిపినారు. మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జన్మదినాలు ఒకే రోజు జరుపుకోవడం భారత ప్రజలుగా మనము చేసుకున్న పుణ్యమని తెలిపినారు. ఒకరు శాంతియుతంగా భారత స్వాతంత్ర ఉద్యమాన్ని నడిపి భారతదేశానికి స్వాతంత్రం తెస్తే మరియొకరు స్వాతంత్రము తర్వాత భారతదేశాన్ని శాంతికాముఖ దేశంగా ప్రపంచంలో నిలిపిన వ్యక్తి అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## గాంధీ చూపిన మార్గంలో నడవాలి: కార్పొరేటర్ పుష్ప



వాస్తవ తెలంగాణ,పటాన్చెరు: సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బాలవిహార్ పార్క్ లో గాంధీ విగ్రహానికి, ఓల్డ్ రామచంద్రపురంలో గాంధీ 155వ, జయంతి సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చేసిన సేవలను కార్పొరేటర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకణులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ చూపిన మార్గం వైపు ప్రతిఒక్కరు ప్రయణించాలి

### - డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజ మల్లారెడ్డి



మేడ్చల్ వాస్తవ తెలంగాణ. స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అ?సరం ఎంతైనా ఉందని డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మేడ్చల్ మండలం డబిల్ పూర్ గ్రామంలో గల గాంధీ విగ్రహానికి గ్రామ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి మాట్లాడుతూ సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అని అన్నారు. డబిల్ పూర్ మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ వార్డ్ సభ్యులు దామోదర్ రెడ్డి, తాళ్ల హరి ప్రసాద్, మాజీ మేడ్చల్ జిల్లా కో ఆప్షన్ గౌస్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్సిడెంట్ లో మరణించిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) మెదక్ మండలం మక్తా భూపతి పూర్ గ్రామానికి చెందిన కర్రోళ మల్లేశం ఇటీవల ఘనపూర్ మండలం నాగపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయాన్నీ తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి గారు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబం లో పెద్ద దిక్కు కోల్పోతే ఆ బాధ వర్ణనాతీతం అన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పిల్లల్ని చదివించి ప్రయోజకులను చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో భారస మండల అధ్యక్షుడు అంజా గౌడ్,మాజీ సర్పంచ్ సుంకరి నర్సిములు, గ్రామ భారస అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, నాయకులు ఇక్బాల్, ముష్టి గంగయ్య, బండమీది దుర్గయ్య, బాలరాజ్,సోషల్ మీడియా ఇంచార్జి పోకల మహేష్, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ కి ఘన నివాళులర్పించిన

### - మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు బుధవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ నాయకులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధముగా అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం తీసుకొచ్చారని తెలిపారు.విద్య, ఆర్థిక, కుల సమానత్వంతోనే గ్రామస్వరాజ్యం సాధ్యమని అన్నారు. గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావ్యక్తి అన్నారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న నవసమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు. హింసావాధాన్ని విడనాడి అహింసావాదంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కార్యదర్శి కృష్ణగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి,జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, నాయకులు లింగ రెడ్డి, శంకర్, మోహన్ రాథోడ్, ఇస్మాయిల్,కిరణ్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## అనంత సాగర్ లో గాంధీ జయంతి వేడుకలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సహకారం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పనిచేయాలని సమాజ హితమే అభిమతంగా తమ జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు గాంధీ జీ అని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వహీద్ అన్నారు. బుధవారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ లో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నాయకులు గ్రామస్తులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు వహీద్,మాజీ ఎంపీటీసీ ప్రకాశం మాట్లాడుతూ మానవాళికి మానవత్వం నేర్పిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. గురు రాజ్, అనిల్ కుమార్, జైపాల్, బిజెపి నాయకులు వేమారెడ్డి, దామోదర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ చూపిన మార్గంలో ప్రతిఒక్కరు నడుచుకోవాలి



మేడ్చల్ వాస్తవ తెలంగాణ. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మహాత్మా గాంధీ ఆశయాలు గొప్పవని, ఆధునిక సమాజానికి స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గాంధీ జయంతిని సందర్భంగా మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గల గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మ గూడ లో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గాంధీ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడని కొనియాడారు. యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత, సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన జాతిపిత మహాత్మా గాంధి అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో సమాజ శ్రేయస్సుకు ప్రతీ పౌరుడు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలలో మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ బతుకమ్మ వేడుకలు




1/10/24, మంగళవారం సదాశివపేట వాస్తు తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం లో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అపర్నా పాటిల్ మున్సిపల్ చేర్ పర్సన్ అన్నపూర్ణ కవిత లక్ష్మి మరియు పురం రజిని కమిటి మెంబర్ తమ్మలిఅరుణ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారువిద్యార్థులు చక్కటి బతుకమ్మ పాటలతో కోలాతాలతో నృత్యాలతో అందరిని ఆకట్టుకున్నారు. అపర్ణ పాటిల్ మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ప్రతి పండగ ఉత్సవంలా జరుపుకొని అందరికీ ఆదర్శంగా నిలుస్తారని ,చక్కటి పాఠశాలలో శిశు మందిర్ మొదటి స్థానంలో ఉంటుందని, మన సంస్కృతి సాంప్రదాయాలతో పాటు చక్కటి విద్యను ఇంగ్లీష్ మీడియం లో ఇవ్వడం చాలా ఆనందం గర్వ కారణం, సదాశివపేటలో ఈ పాఠశాల ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేస్తూ అందరి నోట్లో శిశు మందిరం ఉంటుంది. దానికి కారణం వారి క్రమశిక్షణ అని తెలిపారు. సంగమేన్వర్ ప్రాఠశాల ప్రధానాచార్యులు ఆచార్యుల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ: ఎమ్మెల్యే



పటాన్చెరు, వాస్తవ తెలంగాణ: యావత్తు ప్రపంచంలోని తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా నిర్వహించుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలను బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రోడ్డు మరమ్మత్తులు చేయించిన కార్పొరేటర్

పటాన్చెరు, వాస్తవ తెలంగాణ: పటాన్చెరు డివిజన్ పరిధిలోని సీతారామపురం కాలనీలో ప్రవేశ ద్వారం రోడ్డు భారీ వర్షాలకు దెబ్బతిని గుంతల మయంగా మారి కాలనీవాసులకు చాలా ఇబ్బంది కలుగుతుందని కాలనీ వాసులు మంగళవారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ని కలిసి రోడ్డు బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి సిబ్బందిని పురమాయించి రోడ్డు చదును చేయించి, మట్టి వేయించారు.



# హైడ్రా పై అఖిలపక్షం ఏర్పాటు చేయాలి: ఎంపీ

పటాన్చెరు, వాస్తవ తెలంగాణ: హైడ్రా పై ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేసి అన్ని వివరాలు చెప్పాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో మీడియాతో బుధవారం ఆయన మాట్లాడారు. హైడ్రా పై అఖిలపక్షం ఏర్పాటు చేస్తే అందరి సందేహాలు నివృత్తి అవుతాయని చెప్పారు. హరీష్ రావు మైనంపల్లి హనుమంతరావు పంచాయతీ వారి వ్యక్తిగతమని పేర్కొన్నారు.



# బొల్లారం మున్సిపాలిటీలో గాంధీ జయంతి వేడుకలు

పటాన్చెరు, వాస్తవ తెలంగాణ: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్ర రెడ్డి బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకల సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని బీ. సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్ముడి విగ్రహానికి స్థానికులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# గాంధీకి నివాళి అర్పించిన కలెక్టర్

పటాన్చెరు, వాస్తవ తెలంగాణ: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉన్న ఆయన విగ్రహానికి బుధవారం కలెక్టర్ వల్లూరు క్రాంతి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆమె మాట్లాడుతూ మహాత్ముని ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు



# బెస్ట్ వర్కర్ గా ప్రశంసా పత్రాలు అందజేత

పటాన్చెరు, వాస్తవ తెలంగాణ: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీలో బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా పాత మున్సిపాలిటీలోని గాంధీ విగ్రహానికి బొల్లారం మున్సిపల్ ఛైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బొల్లారం మున్సిపాలిటీకి సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శాలువతో సన్మానించి వారికి బెస్ట్ వర్కర్ గా ప్రశంస పత్రం అందజేశారు.




# గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం



పటాన్ చేరు,వాస్తవ తెలంగాణ: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.



# ఇలాంటి సమస్య ఉన్నవారు.. ఉపవాసం జోలికి పోకూడదా..?



ఉపవాసం ఒక దివ్య ఔషధం అని చెబుతూ ఉంటారు పెద్దలు. కేవలం పెద్దలు మాత్రమే కాదు డాక్టర్లు కూడా ఇదే సూచిస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. ఉపవాసం ఉండడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అని అంటూ ఉంటారు. ఈ మధ్య కాలం లో ఇలా ఉపవాసం ఉండే వారి సంఖ్య కూడా రోజు రోజుకు పెరిగి పోతుంది అన్న విషయం తెలిసిందే. కొంతమంది దైవభక్తితో ఉపవాస దీక్ష చేపడుతూ ఉంటే.. ఇంకొంతమంది డైటింగ్ పేరుతో ఉపవాసం ఉండడం లాంటివి చేస్తున్నారు. ఇలా డైటింగ్ కారణం గా తక్కువ ఫుడ్ తీసుకుంటూ ఉపవాసం ఉండడం చేస్తున్నారు కొంత మంది. అయితే ఉపవాసాలు చేసి ఏకంగా ఆరోగ్యానికి చేటు చేసుకుంటున్న వారు కూడా ఉన్నారు అని చెప్పాలి. అయితే ఇప్పుడు నిపుణులు చెబుతున్న దాని ప్రకారం.. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉపవాసం చేస్తే చేయడం అస్సలు మంచిది కాదట. కాదు కూడదు అని చేస్తే చివరికి ఎన్నో అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకున్నట్లే అవుతుంది అని హెచ్చరిస్తున్నారు. లంకనం అనేది దివ్య ఔషధం అయినప్పటికీ ఇది అందరికీ వర్తించదు అంటున్నారు వైద్యులు. థైరాయిడ్ సమస్య తో బాధపడుతున్న వారు ఉపవాసానికి దూరం గా ఉండాలని హెచ్చరిస్తున్నారు. అదే సమయంలో నెలసరి సక్రమం గా రాని వారు కూడా ఉపవాసం చేయడం ఏమాత్రం మంచిది కాదట. సంతాన సాఫల్య సమస్యలు ఎదుర్కొంటున్న వారు కూడా ఇలాంటి ఉపవాసాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు నిపుణులు. శారీరకంగా మానసికం గా బలహీనంగా ఉండే వారు. మధుమేహం ఉన్నవారు కూడా ఉపవాసాలకు ఎంత దూరం గా ఉంటే అంత మంచిది అని సూచిస్తున్నారు. ఉన్న సమస్య పరిష్కారం కోసం ఉపవాసం చేస్తే ఇక ఇలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారికి లేని సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

# సంపూర్ణ ఆరోగ్యానికి పచ్చికొబ్బరి..

కొబ్బరి చట్నీ, సాంబార్ వంటి వివిధ ఆహారాలలో పచ్చి కొబ్బరి ప్రతిరోజూ ఉపయోగిస్తుంటాం. అయితే దీనిని పచ్చిగా తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. కొబ్బరిలో విటమిన్ ఇ, విటమిన్ బి, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్, మినరల్స్... వంటి ఆరోగ్యకరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికే కాదు అందం పోషణలో కూడా పనిచేస్తుంది. కొబ్బరిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు ఉబ్బరం, మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తాయి. జీర్ణక్రియ పనితీరును మెరుగుపరుస్తుంది. కొబ్బరిలో ఉండే విటమిన్లు, మినరల్స్ జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. చర్మంపై ముడతలు, ముఖంపై మచ్చలు పోగొట్టి సూర్యకిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది.కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, వివిధ విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పచ్చి కొబ్బరిని తినడం వల్ల ఆరోగ్యకరంగా బరువు తగ్గవచ్చు. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. అతిగా తినడం తగ్గిస్తుంది. ఇది అధిక కేలరీల తీసుకోవడం నిరోధిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పచ్చి కొబ్బరిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది.

అంటువ్యాధులు, వైరస్లు, హానికరమైన బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో కాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల దృఢత్వానికి తోడ్పడతాయి. అందువల్ల దీని రెగ్యులర్ వినియోగం బోలు ఎముకల వ్యాధితో సహా ఎముక సంబంధిత రుగ్మతలను నివారిస్తుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794